క్లుప్తంగా

నేడు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం

హన్మకొండ : వరంగల్‌ నగర శివారులోని పలు ప్రాంతాల్లో ఈ నెల 5న విద్యుత్‌ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్‌ వరంగల్‌ టౌన్‌ డీఈ ఎస్‌.మల్లికార్జున్‌ తెలి పారు. గొర్రెకుంట, కీర్తినగర్‌, గరీబ్‌నగర్‌, ప్రగతి ఇండస్ట్రీయల్‌ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌ సర ఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

కేబినెట్‌లో ముదిరాజ్‌లకు స్థానం కల్పించాలి

హన్మకొండ: మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్‌ లకు స్థానం కల్పించాలని ముదిరాజ్‌ ఎంప్లా యీస్‌ అండ్‌ ప్రొఫెషనల్స్‌ అసోసియేషన్‌ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్‌ ముదిరాజ్‌ డిమాండ్‌ చేశారు. రాష్ట్రం లో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు రాష్ట్రంలో రాజకీయ అధికార పదవుల్లో సరైన స్థానం లభించడం లేదని ఆయన ఒక ప్రకటన లో ఆందోళన వ్యక్తం చేశారు.

కనకయ్యకు డాక్టరేట్‌



కేయూ క్యాంపస్‌: కాకతీయ యూనివ ర్సిటీలోని పబ్లిక్‌ అడ్మినిస్ట్రేషన్‌ వి భాగం పరిశోధకులు జీ.డీ. కనకయ్యకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఉమెన్‌ పొలిటికల్‌ ఎగ్జిక్యూటివ్స్‌ ఇన్‌ పంచాయతీరాజ్‌ వర్సెస్‌ అండ్‌ ఫర్‌ఫార్మెన్స్‌ ఇన్‌ వరంగల్‌ డిస్ట్రిక్ట్‌- ఏ స్టడీ అనే అంశంపై సమ ర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కనకయ్యకు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఎస్‌.నర్సిం హచారి తెలిపారు.

ద్రవిడియన్‌ వర్సిటీ నుంచి జగదీష్‌కు..



హనుమకొండకు చెం దిన బి.జగదీష్‌కు లైబ్ర రీ సైన్స్‌విభా గంలో ద్రవిడియన్‌ యూనివర్సిటీ డాక్టరే ట్‌ను ప్రకటించింది. ఆ యూనివర్సిటీలో లైబ్రరీ సైన్స్‌ విభాగంలో ఇంపాక్ట్‌ ఆఫ్‌ ఓపెన్‌ యాక్సెస్‌ రిసోర్సెస్‌ ఆన్‌ తెలంగాణ స్టేట్‌ ఆఫ్‌ ఇంజనీరింగ్‌ కాలేజెస్‌ ఇన్‌ తెలంగాణ స్టేట్‌ అన లిటికల్‌ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశో ధనాత్మక సిద్ధాంతగ్రంథానికి జగదీష్‌కు డాక్టరే ట్‌ను ప్రదాన చేసింది.డాక్టర్‌ ఎం.అంజయ్య పర్యవేక్షణలో తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే



కాజీపేట: కాజీపేట 61వ డివిజన్‌ ప్రశాంత్‌న గర్‌ వడ్డేపల్లి చెరువులో శుక్రవారం 4 లక్షల 50 వేల చేప పిల్లలను వరంగల్‌ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి వదిలారు. రాష్ట్ర మత్స్య శాఖ ఆధ్వర్యంలో ముదిరాజ్‌లకు చేపపిల్ల లను అందచేశారు. కార్యక్రమంలో అడిషనల్‌ కలెక్టర్‌ వెంకటరామిరెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి శంకర్‌ రాథోడ్‌, నాగమణి, అబుబక్క ర్‌, గుంటి కుమారస్వామి, సుంచు అశోక్‌ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు

నయీంనగర్‌ : చిరుధాన్యాలు ఆరోగ్యానికి మే లు చేస్తాయని, దీంతో ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని లోడీ సొసైటీ డైరె క్టర్‌ ఫాదర్‌ ఇన్నారెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ కుమార్‌పల్లి రోడ్‌లో రికార్డ్‌ మిల్లెట్‌ హబ్‌ అవుట్లెట్‌ను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మనం తీసుకునే ఆహారం పైనే మన ఆ రోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు.

ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ధర్నా

కాశోజీ సెంటర్‌ : నర్సంపేట మెడికల్‌ కాలేజీ, ఆస్పత్రిలో నియమించబోయే ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని శుక్రవారం జిల్లా కలెక్టర్‌ కార్యాలయం ఎదుట పీడీయస్‌యూ, పీఓడ బ్ల్యూయూ సంఘాల నాయకులు ధర్నా నిర్వ హించారు. అనంతరం కలెక్టరేట్‌ ఏఓ శ్రీకాం త్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమం లో న్యూడెమోక్రసీ నాయకులు రాచర్ల బాల రాజు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అజయ్‌, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్‌, మహిళా సం ఘం జిల్లా కార్యదర్శి పూలక్క, పాల్గొన్నారు.

కేవీపీఎస్‌ ఆవిర్భావ వేడుకలు

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో కులవివక్ష పో రాట సమితి 26వ వార్షికోత్సవ వేడుకలను వ్యవస్థాపక ఉమ్మడి వరంగల్‌ జిల్లా నాయకు లు కారు ఉపేందర్‌ శుక్రవారం ప్రారంభించా రు. సంఘం జెండాను ఆవిష్కరించి నిత్యం చేపడుతున్న ఉద్యమాలు, పోరాటాలను కార్య కర్తలకు వివరించారు.

తాగునీరు డ్రెయినేజీపాలు

● ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు



పైపులైన్‌ పగిలి వృథాగా పోతున్న తాగునీరు



డ్రెయినేజీలోకి పోతున్న తాగునీరు

కాశిబుగ్గ: కొన్ని నెలలుగా పైపులైన్‌ పగిలి తాగునీరు డ్రెయినేజీ పాలవుతోంది. సమస్యను పరిష్కరిం చాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌ వరంగల్‌ 19వ డివిజన్‌ కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులో 11-18-250 ఇంటి నంబర్‌ వద్ద పైపులైన్‌ పగిలిం ది. దానికి మరమ్మతులు చేయాలని అధికారులు, మున్సిపల్‌ సిబ్బందికి ఫిర్యాదు చేసినా ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు.

అన్నపూర్ణ అలంకరణలో శ్రీలలితాదేవి



ఖిలావరంగల్‌ : అన్నపూర్ణదేవీ అలంకరణలో..

ఖిలా వరంగల్‌: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భం గా శుక్రవారం వరంగల్‌ శివనగర్‌లో శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో అన్నపూర్ణదేవి రూపంలో శ్రీలలితాదేవి అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. అంతకు ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున హాజరై శాస్త్రోక్తంగా చండీహోమం నిర్వహించారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

హసన్‌పర్తి : దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులకు అన్నదానం, అల్పాహారం అందిం చారు. 1వ డివిజన్‌ ముచ్చర్లలో జరిగిన కార్యక్రమ లో భక్తులు భాగ్యలక్ష్మీ-వెంకటేశ్వర్‌రెడ్డి దంపతు లు, సాయిరెడ్డి, సూర ప్రమోద్‌, రాంరెడ్డి, దావ అని ల్‌, రాజేష్‌, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన దసరా ఉత్సవ సమితి సభ్యులు



ఎమ్మెల్సీ సారయ్యకు వినతిపత్రం అందజేస్తున్న దసరా ఉత్సవ సమితి సభ్యులు

కాశిబుగ్గ: శాసనమండలి సభ్యుడు బస్వరాజు సార య్యను శుక్రవారం కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు దూపం సంపత్‌ ఆధ్వర్యంలో కలిసి ఉత్సవ ఏర్పాట్లపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ దసరా వేడుక లు రావణవధ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చే యించాలని కోరగా ఎమ్మెల్సీ సారయ్య వెంటనే స్పందించి ప్రభుత్వపరంగా తగిన ఏర్పాట్లు చేయి స్తానని హామీ ఇచ్చారు. సారయ్యను కలిసిన వా రిలో ఉత్సవ సమితి ప్రతినిధులు బయ్య స్వామి, గుండేటి నరేంద్రకుమార్‌, సముద్రాల పరమేశ్వర్‌, గుల్లపెల్లి రాజకుమార్‌, గోరంటల మనోహర్‌, గో రంట్ల రాజు, మార్త ఆంజనేయులు, రాచర్ల శ్రీనివాస్‌, సిద్దోజు శ్రీనివాస్‌, థామస్‌, ఓంప్రకాష్‌ కొలారియా, రఘునారెడ్డి, సత్యనారాయణ, తదిత రులు ఉన్నారు.

‘కమ్యూనిటీ హాల్‌ స్థలాన్ని దుర్మార్గంగా ఆక్రమించారు’



మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు వీరారెడ్డి

హన్మకొండ: హనుమకొండ కేఎల్‌ఎన్‌ రెడ్డి కాలనీకి చెందిన కమ్యూనిటీ హాల్‌ స్థలాన్ని కాలనీకి సంబం ధం లేని వ్యక్తులు దుర్మార్గంగా అక్రమించారని పం చాయతీరాజ్‌ టీచర్స్‌ కో ఆపరేటివ్‌ హౌజింగ్‌ సొ సైటీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కేఎల్‌ఎన్‌ రెడ్డి కాలనీ అభివృద్ధి సేవా సొసైటీ అధ్యక్షుడు కె.వీరారెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ కేఎల్‌ఎన్‌రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పలు సర్వే నంబర్లలో 104 ప్లాట్లు ఏర్పాటు చేసుకుని కమ్యూనిటీ హాల్‌, దే వాలయం నిర్మాణానికి 9 గుంటల స్థలాన్ని కేటా యించామన్నారు. ఈ స్థల రక్షణకు ప్రహరీ నిర్మిం చామని, స్థలాన్ని చదును చేసి బోరు వేశామని వివ రించారు. తాము ఈ స్థల రక్షణకు ముందుకు పోతే గత ప్రభుత్వ హయాంలో తమను భయభ్రాంతు లకు గురి చేసి దౌర్జన్యం చేసి అన్యాయంగా కబ్జా చేశారన్నారు. ఈ స్థల వివాదంపై కోర్టులో కేసు నడుస్తుందన్నారు. సమావేశంలో పీఆర్‌టీ కో ఆపరే టివ్‌ హౌజింగ్‌ సొసైటీ, కేఎల్‌ఎన్‌ రెడ్డి కాలనీ అభివృ ద్ధి సేవా సొసైటీ బాధ్యులు ఆర్‌.అనంతరెడ్డి, జె.కి షన్‌ రెడ్డి, జి.సత్యనారాయణ, మాధవరెడ్డి, లక్ష్మి నారాయణ, బైరి సత్యనారాయణ, ఎన్‌.లక్ష్మా రెడ్డి పాల్గొన్నారు.

నరేశ్‌రెడ్డి మరణం తీరని లోటు



హన్మకొండ అర్బన్‌ : తెలంగాణ రెడ్డి సంఘం ముఖ్య సలహాదారు నూకల నరేశ్‌రెడ్డి అకాల మరణం రెడ్డి సంఘానికి తీరనిలోటని రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి అన్నారు. నరే ష్‌రెడ్డి మృతికి సంతాపంగా నగరంలోని పోస్టల్‌ కాలనీలో రెడ్డి సంఘం హనుమకొండ జిల్లా అధ్య క్షుడు అర్జుల కిషన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సం ఘం నాయకులు అత్యవసర సమావేశం నిర్వహిం చారు. కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, జెహింద్‌రెడ్డి, గణపతిరెడ్డి, ప్రకాష్‌ చంద ర్‌రెడ్డి, మందల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో రైల్వే జీఎం

కాజీపేట రూరల్‌: కాజీపేట జంక్షన్‌కు శుక్రవారం రాత్రి దక్షిణ మధ్య రైల్వే జనరల్‌ మేనేజర్‌ అరుణ్‌కు మార్‌ జైన్‌ చేరుకున్నారు. విజయవాడనుంచి జీఎం ప్రత్యేక రైలులో సికింద్రాబాద్‌కు వెళ్తూ మార్గమధ్య లో కాజీపేట జంక్షన్‌లో కొన్ని నిమిషాలపాటు ఆగారు. రైల్వే అధికారులు జీఎం ప్రత్యేక రైలు వద్దకు చేరుకున్నారు. జీఎం ప్రత్యేక రైలు వెళ్లే వరకు అధికారులు తమ విధుల్లో అప్రమత్తంగా ఉన్నారు.

స్వచ్ఛ రైల్వేస్టేషన్‌ క్లీనింగ్‌

కాజీపేట జంక్షన్‌లో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రైల్వే అధికారులు స్వచ్ఛ రైల్వే స్టేషన్‌ అండ్‌ క్లీనింగ్‌ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాజీపేట రైల్వే చీఫ్‌ హెల్త్‌ ఇన్‌స్పెక్టర్‌ రాజేష్‌, చీఫ్‌ కమర్షియల్‌ ఇన్‌స్పెక్టర్‌ సజ్జన్‌లాల్‌ పర్యవేక్షణలో సిబ్బంది స్టేషన్‌ ప్లాట్‌ఫాంల క్లీనింగ్‌, యంత్రాల సహాయంతో క్లీనింగ్‌, రైళ్లో బయోటాయిలెట్స్‌ క్లీనిం గ్‌, కోచ్‌ క్లీనింగ్‌ చేశారు.

స్టేట్‌ పెన్షనర్స్‌ అసోసియేషన్‌లో విలీనం

కాశిబుగ్గ : స్టేట్‌ గవర్నమెంట్‌ పెన్షనర్స్‌ అసోసియే షన్‌ తెలంగాణలో వరంగల్‌ ఈస్ట్‌ తెలంగాణ పెన్ష నర్స్‌ అసోసియేషన్‌ విలీనమైందని రాష్ట్ర అసోసి యేట్‌ అధ్యక్షుడు జి.వీరస్వామి తెలిపారు. స్టేట్‌గవ ర్నమెంట్‌ పెన్షనర్స్‌ అసోసియేషన్‌, తెలంగాణ వరంగల్‌ జిల్లా ముఖ్యుల సమావేశం సీ.నరసిం హారెడ్డి(రాష్ట్ర సంఘ సలహాదారు)అధ్యక్షతన శుక్ర వారం జరిగింది. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్‌

సంక్షిప్త సమాచారం

అధ్యక్షులు జి వీరస్వామి, ఉపాధ్యక్షులు రామమ నోహర్‌, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధీర్‌ బాబు, సదానందంలు, వరంగల్‌ ఈస్ట్‌ తెలంగాణ పెన్షనర్స్‌ అసోసియేషన్‌ నుంచి సూర్యనారాయణ, ఏకాంబరం, సోమేశ్వరరావు, సాంబయ్య, మురళిలు పాల్గొని వివిధ అంశాలపై చర్చ జరిపి అంగీక రించిడంతో విలీన ప్రక్రియ జరిగిందన్నారు.

ఉపాధ్యాయ వృత్తి అదృష్టంగా భావించాలి

హసన్‌పర్తి: ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం అదృష్టం గా భావించాలని హసన్‌పర్తి టీచర్స్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు మాటేటి రవీందర్‌ అన్నారు. టీచర్స్‌ అసోసియేషన్‌ 19వ వార్షికోత్సవ సమావేశం శుక్ర వారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. హసన్‌పర్తి టీచర్స్‌ అసోసియేషన్‌ ఎన్నికలు జరిగా యి. అధ్యక్షు డిగా మాటేటి రవీందర్‌, ప్రధాన కార్యదర్శి సురే ష్‌లు తిరిగి రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రాజేశ్వరీ, సారంగపాణి, కోశాధి కారిగా లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు.

క్యూఆర్‌ కోడ్‌ హుండీ ప్రారంభం

కాజీపేట: నగరంలోని 61వ డివిజన్‌ ప్రశాంత్‌నగర్‌ కాలనీలోని సీతా రామచంద్రస్వామి దేవా లయం లో శుక్రవారం ఇండియన్‌ ఓవర్సీస్‌ బ్యాంక్‌ రీజనల్‌ మేనేజర్‌ నారాయణ్‌ ప్రసాద్‌ నాయక్‌ క్యూఆర్‌ కోడ్‌ హుండీని ప్రారంభించారు. బ్రాంచ్‌ మేనేజర్‌ నాగ రాజు, కె.నర్సింహరావు, పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

కాజీపేట: బడాబాబుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ ప్రావీణ్యాకు సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. హనుమ కొండ కలెక్టరేట్‌ కార్యాలయం ఆవరణలో సీపీఐ కార్యకర్తలతో కలిసి కలెక్టర్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్‌ పోటీలకు ఎంపిక

వరంగల్‌ స్పోర్ట్స్‌ : ఈ నెల 4 నుంచి 6 వరకు కామా రెడ్డిలో జరగనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌ పోటీల్లో జూనియర్స్‌ విభాగంలో ఉనికిచర్లలోని శ్రీనివాస రామనుజన్‌ స్కూల్‌ విద్యార్థి అకిరానంద్‌ ఎంపిక య్యారు. గత నెల 29న హనుమకొండలోని జేఎన్‌ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో అకిరానంద్‌ ప్రతిభ కనబర్చాడు.

గుర్రపు డెక్క తొలగింపు

ఖిలా వరంగల్‌: పడమరకోట మెట్టు దర్వాజ అగర్త చెరువులో బల్దియా ఆధ్వర్యంలో గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారం భమయ్యాయి. మహిళలకు అవే కష్టాలా..? అగర్త చెరువులో గుర్రపు డెక్క తొలగించేదె ప్పుడో..? అనే శీర్షికతో ఆదివారం సాక్షిలో ప్రచురిత మైన కథనానికి శుక్రవారం బల్దియా అధికారులు స్పందించారు. అగర్త చెరువులో పూర్తిగా కమ్మేసిన గుర్రపు డెక్కను తొలిగించే పనులు చేపట్టారు.

మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు అర్థరహితం

వరంగల్‌ చౌరస్తా : మంత్రి కొండా సురేఖను విమ ర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు లేదని, ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీ సీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్‌ అన్నారు. శుక్రవారం వరంగల్‌ దయానంద కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బొక్కలగడ్డలో మెడికల్‌ క్యాంప్‌

నయీంనగర్‌: హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్‌ ఆధ్వర్యంలో శుక్రవారం 6వ డివిజన్‌ బొక్కలగడ్డలో మెడికల్‌ క్యాంప్‌ నిర్వహించారు. కా ర్పొరేటర్‌ చెన్నం మధు మాట్లాడుతూ ఆరోగ్య రక్షణ కోసం నిర్వహించే మెడికల్‌ క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మడికొండ: మహిళలు కుట్టు శిక్షణను సద్విని యోగం చేసుకోవాలని 46వ డివిజన్‌ కార్పొరేటర్‌ మునిగాల సరోజన అన్నారు. మడికొండ పం చాయతీ కార్యాలయంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రా న్ని ఆమె ప్రారంభించారు. సిరి స్వచ్ఛంద సంస్థ డైరె క్టర్‌ డాక్టర్‌ సుధాకర్‌ మాట్లాడారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

మామునూరు : ఇంజనీరింగ్‌ విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి కోసం సాఫ్ట్‌ స్కిల్స్‌ పై నైపుణ్యాలను పెం పొందించుకోవాలని వైస్‌ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ తిరుప తిరావు, డీన్‌ అడ్మినిస్ట్రేషన్‌ డాక్టర్‌ ఎం.శశిధర్‌ సూ చించారు. బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్‌ కళాశాల లో ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్‌ ఇంటరాక్షన్‌ సెల్‌ ఐసీటీ అకడమీ, ఇన్ఫోసిస్‌ ఫౌండేషన్‌ సంయుక్త ఆధ్వర్యం లో సెంటర్‌ ఆఫ్‌ ఎక్సలెన్స్‌ ఆఫ్‌ యూత్‌ ఎంపవర్‌ మెంట్‌ ప్రోగ్రాం ప్రారంభమైంది.

ఆటపాటలతో బతుకమ్మ సంబురాలు

రాష్ట్రంలోని ఆడపడుచులు భక్తిభావంతో జరుపుకునే పండుగ బతుకమ్మ అని, మనిషికి ప్రకృతికి మధ్య ఉన్న అనుబంధాన్ని చాటే గొప్ప పండుగ బతుకమ్మ అని పలువురు అన్నారు. రకరకాల పూలతో బతుకమ్మ పేర్చి ఆటపాటలతో సంబురాలు చేసుకు న్నారు. విద్యార్థినిలు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్‌



హన్మకొండ చౌరస్తా : ఏకశిలా జూనియర్‌ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



న్యూశాయంపేట : ఎస్‌ఎఫ్‌ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో..



హసన్‌పర్తి: బతుకమ్మలతో విద్యార్థినులు



వరంగల్‌ చౌరస్తా : సంస్కృతాంధ్ర కళాశాలలో..



హన్మకొండ అర్బన్‌ : బతుకమ్మ సంబురాల్లో



బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకులు, కేయూ పాలకమండలి సభ్యులు

ఉద్యోగాల భర్తీల్లో మాదిగలకు ద్రోహం



కాజీపేట అర్బన్‌ : ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉపా ధ్యాయ ఉద్యోగ భర్తీ చేపట్టడం మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వం ద్రోహం చేసిందని ఎమ్మార్పీఎస్‌ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌ మాదిగ తెలిపారు. హం టర్‌రోడ్డు న్యూశాయంపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్‌ అనుబంధ సంఘాల సమావే శానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడా రు. సీఎం రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ప్రతి నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ హామీ ఇచ్చి 11,062 టీచర్‌ పోస్టుల భర్తీని ఎస్సీ వర్గీకరణ లేకుండా చేప ట్టడం దారుణమని అన్నారు. సీఎం వైఖరికి నిరసన గా ఈనెల రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో నిరసన చేపట్టాలని తెలిపారు. ఎమ్మార్పీఎస్‌ జిల్లా అధ్య క్షుడు గద్దల సుకుమార్‌ మాదిగ, మంద కుమార్‌ మాదిగ, దినేష్‌, సురేందర్‌, నారాయణ, శ్రీనివాస్‌ గంగారపు, రాజారపు బిక్షపతి పాల్గొన్నారు.

జంతువుల పెంపకంపై అవగాహన పెంచుకోవాలి

ఖిలా వరంగల్‌: జంతువుల పెంపకంపై అవ గాహన పెంచుకోవాలని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్‌ రాజన్న సూచిం చారు. కేవీకే జంతు దినోత్సవ సందర్భంగా శుక్ర వారం మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్‌ జె.సాయికిరణ్‌ ఆధ్వర్యంలో జంతువుల దినోత్సవం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై జంతువుల సంక్షేమానికి పాటుపడాలని, అడవు లను కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం పశుశాస్త్రవేత్త సాయికిరణ్‌ అడవుల పుట్టుక, జంతువుల మనగడను వివరించారు. కార్య క్రమంలో శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు

గన్నీ బ్యాగుల్లోని పత్తిని కొనుగోలు చేయాలి



మార్కెట్‌ కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘాల నాయకులు

వరంగల్‌: గన్నీ బ్యాగుల్లో రైతులు తెచ్చిన పత్తిని సీసీఐ కొనుగోలు చేయాలని ఏఐకేఎఫ్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్‌ డిమాండ్‌ చేశారు. ఈ మేరకు శుక్రవారం వరంగల్‌ వ్యవసాయ మార్కెట్‌ కమిటీ కార్యదర్శి పి.నిర్మల, డీఎంఓ సురేఖకు వేర్వే రుగా ఆయన వినతిపత్రాలను అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మ హత్య చేసుకుంటుంటే పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పంటలకు మద్దతు ధర, పం ట రుణాలు రైతులకు రావడం లేదని పేర్కొన్నారు. గన్నీ బ్యాగుల్లో రైతులు పత్తిని తీసుకొస్తే కొనుగోలు చేయకుండా దళారులు తీసుకొచ్చే పత్తిని మాత్రం సీసీఐ కొనుగోలు చేయడం ఆనవాయితీగా మారిం దన్నారు. గతంలో మాదిరిగానే గన్నీ సంచుల్లో తీసు కొచ్చే పత్తిని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదు కోవాలని డిమాండ్‌ చేశారు. ఏఐకేఎఫ్‌ జిల్లా కార్యద ర్శి కుసుంబ బాబురావు, అధ్యక్షుడు మహమ్మద్‌ ఇ స్మాయిల్‌, ఏఐసీటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్‌, జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్‌, ఏఐకేఎఫ్‌ జిల్లా నాయకుడు నాగేశ్‌ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులను అందజేస్తున్న రాంప్రసాద్‌

మామునూరు: క్రీడలు ఒత్తిడిని అధిగమించి మాన సిక ఉల్లాసానికి దోహదపడతాయని పీటీసీ ప్రిన్సిపాల్‌ ఇంజారపు పూజ, కమాండెంట్‌ రాంప్ర కాశ్‌ సూచించారు. మామునూరు టీఎస్‌ఎస్పీ నా లుగో బెటాలియన్‌లో ని క్రీడామైదానంలో కమాం డెంట్‌ రాంప్రకాశ్‌ ఆధ్వర్యంలో శిక్షణ కానిస్టేబుళ్లకు నిర్వహిస్తున్న క్రీడలు శుక్రవారం రాత్రి ఘనంగా ముగిశాయి. ముఖ్యఅతిథులుగా వారు హాజరై తొలిత శిక్షణార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు. అనంతరం ప్రతిభ కనబరిచిన శిక్షణార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను ప్ర దానం చేశారు. కార్యక్రమంలో ఏసీలు కృష్ణ, ప్రసాద్‌, వీరన్న, భిక్షపతి, ఆర్‌ఐ శోభన్‌, రవి, పురుషో త్తం రెడ్డి, సర్వర్‌, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రైం కార్నర్‌

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కాశిబుగ్గ : పురుగుల మందు తాగి యువకుడు ఆత్మ హత్యాయత్నం చేసుకోగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. జీఆర్పీ సీఐ పి.సురేందర్‌ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌ జిల్లా దుగ్గొండి మండలం చల పర్తికి చెందిన మొలంగూరి రాజు(27) హనుమకొం డలో సోషల్‌ వర్కర్‌గా పని చేస్తున్నాడు. అనా రోగ్యంతో తీవ్ర మనస్తాపానికి గురై గురువారం వరంగల్‌ రైల్వే స్టేషన్‌ ప్లాట్‌ఫాం-1పై పురుగుల మందు తాగి మిత్రుడికి ఫోన్‌ చేశాడు. దీంతో మిత్రుడు 108కి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొం దుతూ శుక్రవారం మృతి చెందాడు. డిప్యూటీ ఎస్‌ఎస్‌ ఫిర్యాదు మేరకు హెడ్‌ కానిస్టేబుల్‌ రాజు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వ హించి మృతుడి బాబాయికి అప్పగించామన్నారు.

నిషేధిత గుట్కాల స్వాధీనం

మడికొండ : ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను శుక్రవారం మడికొండ పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. శుక్రవారం పోలీసు స్టేషన్‌ పరిధిలోని కడిపి కొండలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉద యం పెట్రోలింగ్‌ చేస్తుండగా కడిపికొండ శివారు విశ్వశాంతి స్కూల్‌ వద్ద పోలీసులను చూసి టీవీఎస్‌ ఎక్సెల్‌ను వదిలి పారిపోతుండగా వెంబడించి పట్టు కొని విచారించగా రెండు సంచుల్లో గుట్కా ప్యాకె ట్లను విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు నిందితుడు మల్లకపల్లికి చెందిన సోమనాథం తెలిపాడు. వాటి విలువ సుమారుగా రూ. 21,000, అలాగే ఔటర్‌ రింగ్‌ రోడ్డు ఎలుకుర్తి క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీ చేస్తుం డగా గబ్బెట రమేష్‌ గుట్కా ప్యాకెట్లను తన షాపు లో విక్రయించేందుకు తీసుకెళ్తుండగా రూ.5,500 విలువగల పాకెట్లను సీజ్‌ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ కిషన్‌ తెలిపారు.

విద్యుత్‌ చౌర్యం కేసులో ఒకరి అరెస్టు

హన్మకొండ: విద్యుత్‌ చౌర్యం కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు టీజీ ఎన్పీడీసీఎల్‌ విజిలెన్స్‌ ఇన్‌స్పెక్టర్‌ టి.గణేష్‌ తెలిపారు. కాజీపేట మండలం కడిపికొండకు చెందిన జేరిపోతుల రఘు విద్యుత్‌ కనెక్షన్‌ తీసుకోకుండా అక్ర మంగా విద్యుత్‌ వాడుకుంటున్నాడని తెలి పారు. గతంలో ఇలాగే విద్యుత్‌ చౌర్యం చేస్తూ పట్టుబడగా జరిమానా విధించి హెచ్చరించి వదిలేశామన్నారు. మరోసారి విద్యుత్‌ చౌర్యా నికి పాల్పడడంతో అరెస్టు చేసి ఈ నెల 3న కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాం డ్‌కు పంపినట్లు వివరించారు. ఈ ఆపరేషన్‌ లో ఎస్సైలు కె.సుధాకర్‌, జె.మహేందర్‌ రావు, హెడ్‌ కానిస్టేబుళ్లు సుధాకర్‌, రమేష్‌, హోంగార్డు రవి కిరణ్‌ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌ సట్టా స్థావరంపై దాడులు

ఖిలా వరంగల్‌ : ఓ ఇంట్లో రహస్యంగా ఆన్‌ లైన్‌ సట్టా ఆడుతున్న స్థావరంపై శుక్రవారం రాత్రి మిల్స్‌కాలనీ పోలీసులు దాడులు నిర్వహించి ఒక మహిళ నుంచి నుంచి రూ. 7,080 నగదు, ఒక స్మార్ట్‌ఫోన్‌ స్వాధీనపర్చుకునట్లు మిల్స్‌కాలనీ పోలీసులు తెలిపారు. క్రిస్టియన్‌ కాలనీ (లేబర్‌కాల నీ)కి చెందిన గద్దల శ్రీలత ఇంట్లో కల్యాణి ఆన్‌లైన్‌ సట్టా ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు శ్రీలత ఇంటిపై శుక్రవారం రాత్రి తనిఖీ చేసి ఆమె నుంచి సట్టా చిట్టీ లు, స్మార్ట్‌ఫోన్‌, నగదు స్వాధీనపర్చుకుని నిందితు రాలిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని రక్షించిన పోలీసు

కాశిబుగ్గ : ఇంటి సమస్యలతో జీవితంపై విరక్తి చెం ది ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ఓ పోలీసు రక్షించిన ఘటన హంటర్‌ రోడ్డు చిన్న బ్రిడ్జి సమీపం లోని రైలు పట్టాలపై శుక్రవారం చోటుచేసుకుంది. నగరంలోని ఎన్జీవోస్‌ కాలనీకి చెందిన రవి రోహిణి హస్పిటల్‌లో ఇన్‌చార్జ్‌ సెక్యూరిటీగా పని చేస్తు న్నాడు. ఇంటి సమస్యలతో జీవితంపై విరక్తి చెంది రైలు కింద పడి ఆత్మహత్యకు ప్రయత్నించగా అది చూసిన స్థానికులు 100కి కాల్‌ చేసి సమాచారం ఇచ్చారు. విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్‌ పోలీస్‌ సిహెచ్‌ చిరంజీవిరెడ్డి సమాచారం అందుకుని హుటాహుటీన ఆక్కడికి చేరుకుని కాపాడాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

మడికొండ: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గా యాలైన సంఘటన మడికొండ శివారు పెద్దమ్మ దేవాలయం వద్ద జరిగింది. మడికొండకు చెందిన బత్తుల భాస్కర్‌, యాదగిరి హసన్‌పర్తిలో రైల్వేఉ ద్యోగం చేస్తూ విధులను ముగించుకొని ఔటర్‌ రింగ్‌ రోడ్డు మీదుగా మడికొండకు ద్విచక్రవాహనంపై వ స్తుండగా కాజీపేట నుంచి ముప్పారం వైపు వస్తున్న ఆటో అతివేగంగా వచ్చి పెద్దమ్మ ఆలయం వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టి బోల్తాపడింది. యాదగి రికి, భాస్కర్‌కు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.